
కథ

డాక్టర్ రఘురాం సిద్ధవైద్యుడు. ప్రసిద్ధ వైద్యుడు కాకపోయినా, మంచి డాక్టరన్న పేరుంది. దాదాపు ఇరవై అయిదు సంవత్సరాలు అనుభవం సంపాదించాడు. అనుభవం ఎట్లాగూ వస్తుంది. డబ్బే అనుకున్నప్పుడు రాదు అన్న నిజం గుర్తించేసరికి పిల్లలు పెద్దవాళ్లు కావడం, వాళ్ల చదువులకోసం పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు పెట్టవలసి రావడంతో మిగులు నిధులు ఏమీ లేవు అతని దగ్గర. ఆ మిగులు నిధులు జిల్లా స్థాయినుంచి ఢిల్లీస్థాయివరకూ మన దేశంలో ఎక్కడా కనబడవు కనుక అతను అంత విచారించలేదు.

కాని, ఇంజనీరింగు చదువుతున్న కూతురు, "నాన్నా! నాకొక ,కంప్యూటర్ కొనివ్వాలి ఈ నెలలో" అన్నప్పుడు టవలు తీసుకుని ముఖం తుడుచుకుంటున్నట్లు అద్దంలోకి చూసుకోవలసి వచ్చేది.



"మాట్లాడవేం, నాన్నా! ఎప్పుడు కొంటావు" అని కూతురు మళ్లీ రెట్టిస్తే-

"అదేముందమ్మా... కొందాం. కంప్యూటరే కదా!" అని వాచీ చూసుకుని ఆసుపత్రికి ఆలస్యం అయినట్లు వెళ్లిపోయేవాడు.

కంప్యూటర్ కొనాలంటే కొన్ని నెలల ప్రణాళిక. అయినా, కొనాలి. ఇప్పటికే ఆలస్యం అయింది. స్నేహితులు అందరూ తమ పిల్లలకు కొన్నారు. ఈ రోజుల్లో అది అవసరంకూడా!

అయితే, ఈ రోజుల్లో చాలా అవసరాలు ఉన్నాయి. కంప్యూటర్, క్రెడిట్ కార్డు, కారు, డ్రయివరు, ఏసీ బెడ్‌రూమ్, అందమైన ఫ్లాటు...అన్నీ అవసరాలే. వీటిల్లో ఏదీ జల్సా కాదు.

తిండి, బట్ట, ఇల్లు అన్న ప్రాథమిక అవసరాల స్థాయిని మనుషులు మెల్లమెల్లగా దాటిపోతున్నారు. రెండుపూటలా భుక్తి గడవడంకోసం శ్రమించే శ్రామికుడు కూడా ఫ్రిజ్, టీవీ, స్కూటర్ మొదలైనవి నిత్యావసరాలుగా భావించి కొనాలనే ప్రయత్నిస్తున్నాడు. పిల్లల చదువులకు వేలకు వేలు డొనేషన్లు కట్టడానికి కూడా సిద్ధ పడుతున్నాడు. కాబట్టి ఆధునిక యంత్ర పరికరాలు జీవితంలో భాగమే అయిపోయాయే తప్ప షోకులు, సరదాలు కావు.


***

"మన కాలనీలో వెంకటరత్నంగారు ఇల్లు కూలగొట్టి ఫ్లాట్సు చేస్తున్నారట. మనమూ ఒకటి తీసుకుందాం. పిల్లలున్నారు కదా! ఎవరికైనా ఉంటుంది" అన్నది అతని భార్య సునంద ఆరోజు ఉదయం.

నిజమే. ఎవరు డబ్బు పెట్టికొంటే వాళ్ల పిల్లల కుంటుంది. అది తెలిసిన విషయమే. ఆ ఫ్లాట్సు కడుతున్న సంగతి రఘురాంకు తెలుసు. కాని, ఆ ప్రసక్తి ఇంటివద్ద ఎప్పుడూ తేలేదు. 'ఒకటి మనం తీసుకుందాం' అని సునంద అంటుందని-అదేదో రేషన్ కార్డులాగా!

రఘురాం దృష్టిలో ఉంటే బాగా డబ్బు అయినా ఉండాలి. లేదా అసలు డబ్బు ఉండకూడదు. బాగా డబ్బు ఉన్నప్పుడు డబ్బుగురించి ఆలోచించవలసిన అవసరం ఉండదు. అసలు తనప్పుడు డబ్బును గురించి తప్ప మరోటి ఆలోచించే వీలుండదు. మధ్యరకం వ్యవహారంతోటే తిరకాసు!

ఎన్నో ఆదర్శాలు, ఆశయాలు...ఏదో చేసెయ్యాలి. ఇప్పటికే ఆలస్యం అయిపోయింది.



## *ఉంగరాలు మారుస్తున్న సుస్మిత*

*'మెహబూబ్ మేరే మెహబూబ్ మేరే' అని పాడుతున్న విశ్వసుందరి సుస్మితాసేన్. అప్పుడెప్పుడో పారిశ్రామికవేత్త సంజయ్ నారంగ్‌తో నిశ్చితార్థం జరిపించుకుని. ఖరీదైన వజ్రపుటుంగరం వేలికి పెట్టించు కుంది. కొంత కాలం గడిచాక అతనితో తెగతెంపులు చేసుకుంది. ఇప్పుడు సుస్ చేతికి మరో కొత్త వుంగరం కనిపిస్తూందిట. మరో పారిశ్రామికవేత్త పెట్టిన బెల్జియంలో తయారైన ఇంకో ఖరీదైన వుంగరాన్ని ధరించి తిరుగుతూందిట. దీని ఖరీదు దాదాపు 55 లక్షలట! అయినా ఇట్లా ఉంగరాలు మార్చుకుంటూ తిరక్కుండా త్వరగా జీవితంలో స్థిరపడితే, తన కూతురు రీనీకి ఓ డాడీ లభిస్తాడు కదాని జనం బాహాటంగానే అంటున్నారు.*

*ఎన్.*

మనమేదో ఘనకార్యం చేసి ప్రపంచాన్ని ఉద్ధరిస్తామని అంతా ఎదురు చూస్తున్నారు. వీలుకావట్లేదు అని బాధ పడిపోతుంటాడు... అనేకమంది మధ్యతరగతి- మేధావుల్లాగా! నడివయసు మీదపడేసరికి బాధ్యతలు జడివానలాగా కురుస్తుంటాయి. అన్నిటికీ మూలం డబ్బు. అది సంపాదించే తెలివితేటలు అందరికీ ఉండవు. అవి ఉన్నవాళ్లకు ధైర్యం ఉండదు. రెండూ ఉన్నా, ఒక్కోసారి కలిసిరాదు.

ఇన్ని విధాలుగా ఆలోచించేటప్పటికి చాలామంది ఏ పనీ చేసే మనస్థైర్యం లేక చేతగానివాళ్లల్లే ఉంటారు.

"కొందాం మనంకూడా! ఒక ఫ్లాటు కొనాలంటే దాదాపు పది లక్షలు. మనకు ఇల్లుందిగా...పిల్లలు ఎట్లాగూ ఇక్కడ ఉండరు. మళ్లీ అది కిరాయికి ఇవ్వాల్సిందే...వడ్డీకూడా గిట్టుబాటు కాదు" అన్నాడు రఘురాం.

అదే చేతినిండా డబ్బుంటే భార్య చేసిన ప్రతిపాదనను మరోవిధంగా సమర్థించే వాడు. 'నిజమే! ఈ కాలనీలో ఇల్లు దొరకడం అంటే మాటలు కాదు. అందులోనూ మనం అడిగితే వెంకటరత్నంగారు అసలు కాదనరు. నువ్వన్నట్లు పిల్లల్లో ఎవరికైనా ఉంటుంది. ఈ డబ్బంతా ఏం చేస్తాం?! ఏ బ్యాంకునూ, చిట్‌ఫండ్ కంపెనీని, ఇన్‌కంటాక్సు వాళ్లనూ నమ్మేటట్లు లేదు' అని ఆమె ప్రతిపాదనను ఆమోదించేవాడు.

అతని ఆర్థిక ఇబ్బందుల ప్రకటన చూసినప్పుడల్లా అతని భార్యకు ప్రభుత్వం గుర్తొస్తుంది. 'అందుకే మొత్తుకున్నాను. గవర్నమెంటుద్యోగంలో చేరమని' అంటుంది నిష్ఠూరంగా. ఒకొక్కసారి నిరసనగా. నిరసన ప్రభుత్వంమీద కాదు రఘురాంమీద.

ఆ మాటలు విన్న రఘురాం చాలా చిరాకు పడతాడు. "ఇప్పుడేమైంది...మనకేం లోటుందని. ఇల్లు లేదా పిల్లలు చదువుకోవడం లేదా; అందరితో సమానంగా లేమా!" అంటాడు.

'అయినాసరే...ప్రభుత్వోద్యోగం చాలా అవసరం...దానికున్న గ్యారంటీ మరి దేనికీ లేదు' అంటుంది సునంద.

నిజమే... ప్రభుత్వోద్యోగానికున్న గ్యారంటీ ప్రభుత్వానికి కూడా ఉండదు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లుగా అతని భార్య చెప్పినట్లు ప్రభుత్వోద్యోగం చేస్తే బాగానే ఉండేదేమో! కాని, పద్యోగం చేసే మనస్తత్వం ఉన్నవాడు ఉద్యోగం చేయలేడు. ఎవరి యోగం ఎట్లా ఉంటుందో తెలియదు.

***

"నాన్నా! మార్కెట్‌లోకి కొత్త బైక్ వచ్చింది. ఒక్క అరవయ్యేడువేలు. లీటరు వంద కిలోమీటర్లు ఇస్తుంది. ఇప్పుడున్నది ముప్పైకూడా ఇవ్వడంలేదు" అన్నాడు కొడుకు

ఆంధ్రప్రభ

# త్వరలో మూలికా వైద్య సలహాలు

బాల్యంనుంచే కొందరికి డయాబెటీస్ వుంటుంది. వారికి విధిగా ఇన్సులిన్ ఇంజక్షన్ చేయాల్సి వుంటుంది. సంవత్సరాల తరబడి రోజుకు రెండుపూటలా ఇన్సులిన్ తీసుకున్నందువల్ల అందులో కొందరికి ఇంజక్షన్ చేసిన దగ్గర కదుములు కడుతూ వుంటుంది. ఇన్సులిన్ చర్మపు పొరల్లోనే వుండిపోయి, దేహంలోకి చొచ్చుకుపోదు. అలాంటి పిల్లలు మరీ బలహీనంగా అయిపోయి, జీర్ణశక్తి మరింత హరించుకుపోతుంది. వాంతులు, వికారాలూ తరచుగా వస్తుంటాయి. రక్తంలో చక్కెర స్థాయి చాలా హెచ్చుగా వుంటుంది. సూపర్ స్పెషలిస్టుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వుంటుంది.

అలాంటి వాళ్లకొక తేలిక చికిత్స రోజూ పరగడుపున ఒక నిమ్మకాయ రసంలో నీళ్లు కలిపి తాగాలి. ఓ అరగంట ఆగి ఒక టొమాట పండు తినాలి. అరగంట ఆగి ఏదైనా బ్రేక్‌ఫాస్ట్ తిని, డజను నేరేడుపళ్లు గానీ, నాలుగు నేరేడు గింజల పొడిగానీ తీసుకోవాలి. రాత్రి భోజనం తరువాత, మరో డజను నేరేడుపండ్లు తినాలి. లేదా నాలుగు గింజల పొడి నీటిలో కలిపి తాగాలి. ఓ పది రోజులయ్యేసరికి ఇంజక్షన్ల కుదుములు హరించుకుపోతాయి. రక్తంలో చక్కెర తగ్గుతుంది. ఇన్సులిన్ దేహంలోకి నిరాటంకంగా వెళ్తుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. ఒంట్లో సత్తువ వస్తుంది.

కె.ఎన్.వై. పతంజలి

భారతీయ వైద్యవిధానంలో రకరకాల వైద్యప్రక్రియలు ఆచరణలో ఉన్నాయి. అందులో మూలికావైద్యం ఒకటి. దీనికి సంబంధించి ఒక శీర్షిక నిర్వహించాలని 'ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక' తలపెట్టింది.

ప్రముఖ పాత్రికేయులుగా మూలికా వైద్యులుగా సంచలన రచయితగా ఆంధ్రదేశానికి సుపరిచితులైన కె.ఎన్.వై. పతంజలి ఈ శీర్షిక నిర్వహిస్తారు.

మూలికావైద్యాన్ని తరతరాల వారసత్వంగా పుణికి పుచ్చుకున్న పతంజలి నరాలు, కీళ్లవ్యాధుల్ని నయం చేయడంలో నిష్ణాతులు. నూటికి తొంభైపాళ్లు సురక్షితమైన మూలికావైద్యంలోని కీలక అంశాల్ని వివరిస్తూ పాఠకుల సందేహాలకు సమాధానాలు ఇవ్వడానికి పతంజలి అంగీకరించారని తెలియజేయటానికి ఆనందిస్తున్నాం.

మొండి వ్యాధుల మూలాల్ని సమూలంగా నిర్మూలించగల మూలికావైద్యం గురించిన మీ ప్రశ్నలు పంపవలసిన చిరునామా:

కె.ఎన్.వై. పతంజలి,
**507, సీతారామయ్య టవర్స్,**
మీటరు ఫ్యాక్టరీ రోడ్డు,
ఎర్రగడ్డ, హైదరాబాద్.

ఎడిటర్

ఆ కిందటిరోజు సాయంత్రం.

కొత్త బైకు, అరవయ్యేడు వేలు, లీటరు వంద కిలోమీటర్లు. ఇన్ని రాయితీలు కల్పిస్తున్నా ఉపయోగించుకోకపోవడం తెలివి కలవాళ్ల లక్షణం కాదు అన్న ధ్వని ఉంది కొడుకు మాటల్లో.

రఘురాం అన్నీ అవుననకపోయినా, ఏదీ కాదనడు. కాబట్టి, "లీటరుకు వంద కిలోమీటర్లు నడిచే బండి తప్పక కొనాల్సిందే" అన్నాడు.

"అయితే, ఎప్పుడు?"

ఇంతలో ఫోను మోగింది. ఆసుపత్రినుండి కాంపౌండరు ఫోను చేశాడు...పేషెంట్లు చాలా సేపటినుంచి ఎదురు చూస్తున్నట్లు. డాక్టరుకు ఏ ఆపద వచ్చినా, పేషెంటు బ్రహ్మాస్త్రం.

పేషెంటు పేరు చెప్పి ఏమైనా చెయ్యొచ్చు. ఏ పనీ చెయ్యకపోవచ్చు. పెళ్లికి పోనక్కర లేదు. పార్టీలు ఎగగొట్టవచ్చు. మీటింగు తప్పించుకోవచ్చు. బంధువులు ఇంటికి వస్తే వాళ్లకు ముఖం చాటేసి తిరగవచ్చు. వస్తామన్న చోటుకు నిష్పూచీగా వెళ్లకుండా మానెయ్యవచ్చు.

"నాన్న ఇహ హాస్పిటల్‌కి వెళ్లే తొందరలో ఉన్నాడు... తర్వాత మాట్లాడుదాం, ఇప్పుడు కాదు" అని కొడుకు బయటకు వెళ్లిపోయాడు.

రఘురాం ఆసుపత్రిలో పేషెంట్లను చూశాక మధ్యలో దొరికిన విశ్రాంతి సమయంలో ఆలోచిస్తున్నాడు. సాంఘికంగా, ఆర్థికంగా తను చాలామందికంటే మంచిస్థానంలోనే ఉన్నాడు. అయినా, లోటు పూర్తి కావటంలేదు. ఇంకా కొంచెం డబ్బు కావాలి. అనుకోకుండా ఓ పది లక్షలు ఎక్కడనుంచైనా కలిసివస్తే ఎంత బాగుండును?!

ఇంటిమీద అప్పు, కారు లోను తీర్చెయ్యవచ్చు. కంప్యూటర్, కొత్త ఫ్లాట్....ఏమో చెప్పలేం. కొన్నా, కొనవచ్చు.

కాని, ఆ పది లక్షలు ఎక్కడినుంచి వస్తాయి?

ఇంకో పేషెంటు వచ్చింది లోపలికి. పరీక్ష చేసి మందులు రాసింతరువాత, "నీ నెంబరు ఏదమ్మా!" అన్నాడు రఘురాం.

ఆమె నెంబరు తీసుకోలేదు. అంటే ఫీజు ఇవ్వలేదన్నమాట. మరి లోపల కెట్లా వచ్చింది?

కాంపౌండరును పిలిచి అడుగుదా మనుకున్నాడు. అసలే ఏవో చికాకులు. పైగా ఇటువంటి కేసులు. మనసులో మధ్యాహ్నంనుంచీ ఓ పది లక్షలు వస్తే బాగుండునన్న ఆలోచన పెరిగి పెరిగి ఒక కారుమేఘంలా మనసంతా కమ్ముకున్నది. కాని, ఎట్లా వస్తాయి...అది మిలియన్ డాలర్ల ప్రశ్న.

ఇంతలో ఆ పేషెంటు తల్లి రఘురాం ఆలోచనకు భంగం కలిగిస్తూ గొంతు సవరించుకుంది. "అక్కడిక్కడ చూపించిన బాంచెను. ఖిలా వరంగల్ కాడ తాయెత్తు సుత కట్టించిన. అయిన తగ్గలే! నీ చేయి పడితె తప్ప తగ్గదని తీస్కొచ్చిన. ముందుగాల్నె వద్దామంటే పైసలు పుట్టలే. ఇయ్యాలైన లేవు. 'అయితెమాయె...అయ్యను బతిలాడుకుందాం' అని తీస్కొచ్చిన. నీ చెయ్యి పడ్డంక ఎట్లయిన తగ్గుతది. ఈసారొచ్చినప్పుడు నీ పైస లిస్త. దండం పెడ్త. ఏమనుకోకు" అని నెమ్మదిగా వెళ్లిపోయింది.

మనసులో మధ్యాహ్నంనుంచీ చీకటి పరచిన కారుమేఘం మెల్లగా వర్షం కురవ నారంభించింది. ఆలోచనల వేడితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న రఘురాంకు తన సమస్యలకు లీలగా ఒక పరిష్కారం తృప్తి రూపంలో శరీరాన్ని చల్లగా తాకినట్లయింది.

■